క్లుప్తంగా

స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపిక


జ్యోతి

మధిర: మండలంలోని కందుకూరికి చెందిన మోదుగు జ్యోతి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో జిల్లాలో 24వ ర్యాంక్ సాధించి బయాలజికల్ సైన్స్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించింది. దీంతో ఆమెను ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు.

రెండు ఉద్యోగాలు సాధించిన యువకుడు


బాలకృష్ణ

వేంసూరు: మండలంలోని పల్లెవాడ గ్రామానికి చెందిన మొద్దు బాలకృష్ణ డీఎస్సీ స్కూల్ అసిస్టెంట్ విభాగంలో రెండు ఉద్యోగాలు సాధించాడు. ఫిజికల్ సైన్స్ విభాగంలో ఒక పోస్టు ఉండటంతో జిల్లా ప్రథమ ర్యాంకు సాధించాడు. గణిత సబ్జెక్ట్‌లో జిల్లా 75వ ర్యాంకు, రిజర్వేషన్‌లో 3వ ర్యాంకు సాధించి రెండు ఉద్యోగాలు సాధించాడు. ఒకే సారి రెండు ఉద్యోగాలు రావడంతో గ్రామస్తులు, మిత్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తహసీల్దార్‌కు వినతి

వేంసూరు: భవన ఇతర నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ సంస్థలకు అప్పగిస్తే సహించేది లేదని సీఐటీయూ బిల్డింగ్ వర్కర్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముదాం శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ ఎంఏ రాజుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్, షేక్ గౌసుద్దీన్, అర్వపల్లి జగన్‌మోహన్ రావు, నిర్మాణ రంగ కార్మికులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

కొణిజర్ల: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏలు, బిల్లులు తక్షణమే విడుదల చేయాలని ఎస్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు షేక్.కరామత్ అలీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కొణిజర్లలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డా వర ప్రసాదరావు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్ గోపాల రావు, సైదా, అల్తాఫ్, శ్రీధర్, నరసింహారావు, పుల్లయాచారి, అరుణాకర్ తదితరులున్నారు.

'బీజేపీ గెలుపు దేశప్రగతికి మలుపు'

సత్తుపల్లిరూరల్: హర్యానా రాష్ట్రంలో మూడో సారి బీజేపీకి అధికారాన్ని అందించిన ప్రజలకు ఆ పార్టీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం సత్తుపల్లిలోని పార్టీ కార్యాలయంలో స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, పాలకొల్లు నివాస రావు, ఆచంట నాగస్వామి, గణేష్‌గౌడ్, అజ్మీర దేవ్‌సింగ్, దర్గారాణి పాల్గొన్నారు.

బీజేపీ సంబరాలు..

తల్లాడ: తల్లాడ బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్ విజయాన్ని సాధించినందుకు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక రింగ్ రోడ్డు సెంటర్‌లో బాణాసంచా కాల్చి.. స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ తల్లాడ మండల అధ్యక్షులు వెంకటరామారావు, కార్యదర్శి కృష్ణారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగులు, కృష్ణ, రమేష్, కిరణ్, నాగేశ్వర్‌రావు, సుధాకర్ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీనివాస కల్యాణం


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

తల్లాడ: స్థానిక హనుమత్ పద్మావతి సమేత వేంకటేశ్వర ఆలయంలో సోమవారం రాత్రి శ్రీనివాస కల్యాణం వైభవంగా జరిగింది. 22వ బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా మండపంలో అర్చకుల మంత్రోచ్చరణ నడుమ వైభవంగా కల్యాణం జరగ్గా.. భక్తులు తిలకించేందుకు అధిక సంఖ్యలో హాజరైయ్యారు. ఆలయ ప్రధాన అర్చకులు దివి సీతారామాచార్యులు, సీతమ్మ దంపతులు, తిరుపతి వేద విశ్వ విద్యాలయం అధ్యాపకులు రొంపిచర్ల వెంకట సత్య నారాయణ చార్యులు, వికనసా చార్యుల ఆధ్వర్యంలో కల్యాణం వేద మంత్రోచ్ఛరణాల మధ్య జరిగింది. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

జీతం తక్కువ.. | చాకిరి ఎక్కువ

- అన్ మ్యాన్డ్ కార్మికుల కష్టాలు
- సమస్యలు పరిష్కరించాలని వేడుకోలు
- జిల్లా వ్యాప్తంగా 209మంది..




కమలాపురంలోని విద్యుత్ సబ్ స్టేషన్ (ఇన్‌సెట్) విద్యుత్ స్తంభంపై మరమ్మతులు చేస్తున్న అన్ మ్యాన్డ్ కార్మికుడు

ముదిగొండ: గ్రామాల్లో విద్యుత్ సమస్యలేవీ తలెత్తినా అన్ మ్యాన్డ్ ప్రత్యామ్నాయ కార్మికులే ముందు గుర్తుకొస్తారు. ఏ సమయమైన వారు రావాల్సిందే.. ఎన్‌పీడీసీఎల్‌లో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. విద్యుత్ సిబ్బందికి సహాయకారిగా మాత్రమే ఉండాల్సిన వారే అన్ని పనులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. వీరికి పనికి తగిన వేతనం అందడం లేదు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతే వారి కుటుంబ సభ్యులు దిక్కులేని వారవుతున్నారు.

విద్యుత్‌శాఖలోని విభాగాల్లో..

స్థానికంగా కట్టర్లు, ప్రత్యామ్నాయ కార్మికులుగా పిలిచే వీరి పని డీటీఆర్‌ల వద్ద, ఇతర ప్రాంతాల్లో అడ్డుగా ఉన్న చెట్లను కొట్టడం, కాలిపోయిన ఫీజులు వేయడం, ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మరమ్మతులు, బిల్లులు రీడింగ్, బకాయిల వసూళ్లు, విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం, తొలగించడం తదితర పనులు చేస్తుంటారు. దీంతో రెగ్యులర్ సిబ్బందికి సాయంగా ఉంటూ విద్యుత్ స్తంభాలు ఎక్కడంతో పాటు శిక్షణ పొందిన జూనియర్ లైన్‌మెన్‌లతో చేయించాల్సిన పనులనూ వీరికే అప్పగిస్తారు.

ప్రమాదకరంగా విధులు

సంస్థలో ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న దాదాపు 209 మంది కార్మికులకు రూ.11వేలు వేతనం చెల్లిస్తున్నారు. విధుల్లో ప్రమాదానికి గురైతే కేవలం వైద్య చికిత్స కోసం క్రెడిట్ కార్డు మంజూరు చేస్తున్నారు. ముదిగొండ మండలంలో నలుగురు కార్మికులు ఉండగా.. మధిర నియోజకవర్గంలో 17 మంది కార్మికులు నిత్యపోరాటం చేస్తున్నారు.

ప్రమాదాలకు గురైన వారి వివరాలిలా..

విద్యుత్ శాఖలో ప్రమాదవ శాత్తు జరిగిన ఘనటనల్లో కొంతమంది వైకల్యం బారిన పడగా.. మరికొంతమంది మృతిచెందిన సంఘటనలు ఉన్నాయి.

- ఇటీవల కమలాపురంలో గంధసిరి ఏఎల్‌ఎంగా పని చేస్తున్న పున్నయ్య విద్యుత్‌శాఖ్‌కు గురై కింద పడడంతో నడుములకు తీవ్ర గాయాలైయ్యాయి.
- గతంలో అన్‌మ్యాన్డ్ కార్మికుడిగా పనిచేస్తున్న అయ్యగారిపల్లికి చెందిన శేఖర్‌రెడ్డి వేరు వేరు ప్రమాదాల్లో విద్యుత్ శాఖతో తీవ్ర గాయాలై ప్రాణాలతో బతికి బయట పడ్డాడు.
- వల్లబిలో మరొక కార్మికుడు వికలాంగుడిగా మారాడు.

డిమాండ్లు నెరవేర్చాలి..

సమాన పనికి సమాన వేతనం ఇవ్వడంతో పాటు సబ్‌స్టేషన్లలో ఖాళీగా ఉన్న ఆపరేటర్ పోస్టులను అన్‌మ్యాన్డ్ కార్మికులకు ఇవ్వాలని, ప్రస్తుతం ఆపరేటర్లుగా పనిచేస్తున్న రిటైర్డు ఉద్యోగుల స్థానంలో అవకాశాలు కల్పించాలని కార్మికులు కోరుతున్నారు. ప్రతినెల నేరుగా కార్మికుల వేతనాలు బ్యాంకుల్లోనే జమచేయాలని, జూనియర్ లైన్‌మెన్‌ల నియామకాల్లో అన్‌మ్యాన్డ్ వర్కర్ల సీనియారిటీ ప్రకారం వేయిటేజ్ మార్కులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. సమస్యలు పరిష్కరించాలి..

ఎన్‌పీడీసీఎల్ పరిధిలో ముదిగొండ మండలంలో నలుగురు, మధిర నియోజకవర్గంలో 47మంది అన్ మ్యాన్డ్ కార్మికులుగా పని చేస్తున్నాం. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తున్నాం. ప్రమాదాల బారిన పడిన కార్మికుల కుటుంబాలను గుర్తించి అర్హులైన వారికి ఉద్యోగాలు కల్పించాలి.

సమస్యలు పరిష్కరించాలి..



ఎన్‌పీడీసీఎల్ పరిధిలో ముదిగొండ మండలంలో నలుగురు, మధిర నియోజకవర్గంలో 47మంది అన్‌మ్యాన్డ్ కార్మికులుగా పని చేస్తున్నాం. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తున్నాం. ప్రమాదాల బారిన పడిన కార్మికుల కుటుంబాలను గుర్తించి అర్హులైన వారికి ఉద్యోగాలు కల్పించాలి.
– డి.శేఖర్‌రెడ్డి, అన్‌మ్యాన్డ్ కార్మికుడు, అయ్యగారిపల్లి

ఉద్యోగ భద్రత కల్పించాలి..



టీఎస్ ఎన్‌పీడీసీఎల్ పరిధిలో ఎన్నో ఏళ్లుగా పర్మినెంట్ ఉద్యోగులతో పాటు విధులు నిర్వర్తిస్తున్నాం. అయినా నెలకు రూ.11 వేలు మాత్రమే అందిస్తున్నారు. ఆర్టిజన్లుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలి. రైతులకు, అధికారులకు సమయానుకూలంగా పనిచేస్తున్నాం. పనికి తగిన వేతనంతో పాటు కార్మికులను గుర్తించాలి.
– బి.జగన్, అన్‌మ్యాన్డ్ కార్మికుడు, వల్లబి

తాగునీటికి ఇబ్బందులు రానివ్వొద్దు


సత్తుపల్లిటౌన్: శిక్షణ పొందిన మంచినీటి సహాయకులతో అధికారులు

మధిర/సత్తుపల్లిటౌన్: తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురుకాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని మిషన్ భగీరథ డీఈఈ శ్రీనివాస్, కె.విజయలక్ష్మి సూచించారు. మధిర వ్యవసాయ మార్కెట్‌లోని రైతు వేదికలో ఎంపీడీఓ అధ్యక్షతన మిషన్‌భగీరథ శాఖ ఆధ్వర్యంలో మంచినీటి సహాయకులకు ఇచ్చి శిక్షణ మంగళవారంతో ముగిసింది. అదే విధంగా సత్తుపల్లి మిషన్ భగీరథ కార్యాలయంలో గ్రామీణ మంచినీటి సరఫరా సహాయకులకు ఇచ్చిన శిక్షణలో ఆమె పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం వారికి సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ మురళీధర్, జేఈఈ శ్రీధర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

భరత్‌నగర్‌లో తాగునీటి వెతలు

స్పందించిన ఎమ్మెల్యే.. నూతన పైపులైన్ల నిర్మాణం


కాలనీలో పైపులైన్లు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

కారేపల్లి: కారేపల్లిలోని భరత్‌నగర్ కాలనీలో భగీరథ నీరు సరఫరా కాక పోవడంతో అనేక ఇబ్బంది పడ్డారు. పలుమార్లు అధికారులకు తెలిపినా పట్టించుకోలేదు. కాంగ్రెస్ ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు టోనీవీరప్రతాప్ ఈ విషయాన్ని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ దృష్టికి తీసుకెళ్లాడు. స్పందించిన ఎమ్మెల్యే జీపీ అధికారులకు పురమాయించి నూతన పైప్‌లైన్లను వేయించి తాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టారు. అదే విధంగా కారేపల్లి బీసీ కాలనీలో మూడోలైన్‌లో వర్షాలకు బురదమయంగా మారి గోతులు పడడంతో మొరం తోలించి మరమ్మతులు చేయించారు. ఈ పనులను కాంగ్రెస్ నాయకులు మేదరి టోనీవీర ప్రతాప్, ఎండీ హనీఫ్, ఆదెర్ల రాములు, మజీద్ పాషా, షఫీలు పర్యవేక్షించారు.

పచ్చదనం సర్వనాశనం..

గంగారం పల్లెప్రకృతి వనంలో చెట్లు నరికివేత


వనంలో ఇతర చెట్లను తొలగించిన దృశ్యం

సత్తుపల్లిరూరల్: మండలం గంగారం పల్లెప్రకృతివనం జిల్లాలోనే పేరుగాంచింది. పచ్చని మొక్కలతో చల్లని వాతావరణంతో ఆహ్లాదాన్ని పంచే పల్లెప్రకృతివనంలోని చెట్లను అడ్డంగా నరికివేయటంతో ప్రకృతి ప్రేమికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అసలు వివరాల్లోకి వెళ్లితే కోనోకార్పస్ మొక్కలను తొలగించమని ఉన్నతాధికారుల ఆదేశాల జారీ చేయగా.. పంచాయతీ సిబ్బంది మిగిలిన చెట్లను కూడా తొలగించారు. దీంతో పచ్చగా కళకళలాడే చెట్లను తొలగించటం ఎంతవరకు సమంజసమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎంపీడీఓ చిన్ననాగేశ్వరరావు వివరణ కోరగా పల్లెప్రకృతి వనంలో చెట్ల తొలగింపుపై ఎలాంటి సమాచారం లేదని, దీనిపై విచారణ జరిపిస్తామని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తల్లాడ: కుర్నవల్లి, మిట్టపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మతుల దృష్ట్యా మండలంలోని మిట్టపల్లి, కలకొడిమ గ్రామాల్లో బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కుర్నవల్లి సెక్షన్ విద్యుత్ ఏఈ సుందర్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

మంత్రి పొంగులేటి నివాళి..

తల్లాడ: మండలంలోని ముద్దునూరుకు చెందిన సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు యరమల వెంకటేశ్వరరెడ్డి ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వరరావు, నరసింహారావు, శ్రీనివాసరెడ్డి, రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వల్లబిలో ఉమేష్ మృతదేహానికి..

ముదిగొండ: మండలపరిధిలోని వల్లబికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు పోట్ల రవి కుమారుడు ఉమేష్(21) రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో మృతదేహాన్ని మంగళవారం రాష్ట్రవిత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, రైతుబంధు సమితి మండల కన్వీనర్ పోట్ల వెంకటప్రసాదరావు, మాజీ ఎంపీపీ హరిప్రసాద్‌లు సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, తిరుమలరావు, శ్రీనివాసరావు, సీతారామయ్యలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు పరామర్శ..


తల్లాడ: మండలంలోని రామానుజవరం గ్రామ తాజా మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి తండ్రి శీలం నాగిరెడ్డి(72) గుండె పోటుతో మృతి చెందారు. ఆయన మృత దేహాన్ని తల్లాడ మండల బీఆర్‌ఎస్ అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, కార్యదర్శి డి.వెంకట్‌లాల్, నాయకులు వివిధ పార్టీల నాయకులు జీవీఆర్, ఎర్రి నరసింహారావు, పగడాల లచ్చిరెడ్డి, కేవీ, ఎన్.మోహన్ రావు, పులి వెంకటనరసయ్య సందర్శించి నివాళులర్పించారు.

కృష్ణయ్య ఆశయ సాధన కోసం కృషి చేయాలి

తల్లాడ: అన్నారుగూడెంలో 30 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ గూండాలచే హత్యకు గురైన దొడ్డా కృష్ణయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు అన్నారు. తల్లాడలోని అన్నారుగూడెంలో మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనువాసరావు అధ్యక్షతన సోమవారం రాత్రి నిర్వహించిన కృష్ణయ్య 30వ వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ జీవన్‌కుమార్, సీపీఎం నాయకులు నల్లమల పుల్లయ్య, సొసైటీ చైర్మన్ రెడ్డెం వీరమోహన్ రెడ్డి, వెంకట్‌లాల్, గుండ్ల వెంకటేశ్వరరావు, కోసూరి వెంకట నరసింహారావు, కోపెల కృష్ణయ్య, దొడ్డా చిన్న శ్రీనువాసరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీమహాలక్ష్మీదేవిగా అమ్మవారు

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆరో రోజు మంగళవారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమివ్వగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించి.. తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.
– సాక్షి నెట్‌వర్క్


వైరా: అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు


వేంసూరు: భీమవరంలో..


చింతకాని: నాగులవంచలో మహాలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్న దుర్గాదేవి


కల్లూరు మారెమ్మతల్లి ఆలయంలో..


సత్తుపల్లిరూరల్: శ్రీలలితాదేవి అలంకరణలో..

ఆలయ అభివృద్ధిపై భట్టి సమీక్ష


సూచనలు చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

వైరారూరల్: మండలంలోని తమ స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురం గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్షించారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా స్నానాల లక్ష్మీపురానికి వచ్చారు. గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సంబంధించి వివరాలను తెలుసుకున్నారు. ఎస్‌డీఎఫ్ కింద రూ. 3.20 కోట్లతో చేపట్టే పనులపై దేవాదాయశాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. గ్రామాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పక్కా ప్రణాళికలతో నిర్మాణాలు రూపొందించాలని హెచ్చరించారు. అదే విధంగా వైరా నదిపై ఆరేళ్ల కిందట చేపట్టిన హైలెవల్ నిర్మాణం అసంపూర్తిగా ఉన్నందున ఆలయ అభివృద్ధి పనులకు అడ్డంకులు తలెత్తకుండా ఉండాలంటే తీసుకోవాల్సిన చర్యలపై కూడా సమీక్షించారు. అవసరమైతే వంతెన నిర్మానాన్ని మరో చోట నిర్మిస్తే ఎలా ఉంటుందనే దానిపై పరిశీలించారు. అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, నాయకులు దొబ్బల సౌజన్య, మల్లు రామకృష్ణ, నూతి సత్యనారాయణ, దాసరి దానియేలు, ఏదునూరి సీతారాములు, నూతి వెంకటేశ్వరరావు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలి


మాట్లాడుతున్న తహసీల్దార్ కేవీ శ్రీనివాసరావు

వైరా: రాష్ట్ర ప్రభుత్వం వరి పంటకు రూ.500 బోనస్ ఇస్తున్న నేపథ్యాన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ కేవీ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం వైరా రైతు వేదికలో.. ఏఓ మయాన్ మంజుఖాన్ ఆధ్వర్యంలో సొసైటీ సీఈఓలు, వివిధ శాఖల అధికారులు, ఏఈఓలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గ్రామాల వారీగా ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉన్నందున రైతులు ధాన్యం ఆరబెట్టుకునేందుకు తగిన స్థలాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే మండలంలోని మూడు సొసైటీల్లో గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడంతో పాటు మాయిచ్చర్ మీటర్, ప్యాడి క్లీనర్ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. రైతులు తమ ధాన్యాన్ని 17శాతం ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతుల వారీగా ధాన్యం కొనుగోలు చేసే సమయంలో రికార్డులను తయారు చేసుకోవాలన్నారు. ఈ ఏడాది మండలంలో సొసైటీ, డీసీఎంఎస్‌ల ఆధ్వర్యంలో 20 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఏఓ మయాన్ మంజుఖాన్, ఎంపీడీఓ పి. సరస్వతి, ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఎంపీఓ జ్యోత్స్నదేవి, ఏఈఓలు సైదులు, వెంకటనర్సయ్య, రాజేష్, కీర్తి, శిరీష, సొసైటీ సీఈఓలు పాల్గొన్నారు.

వన్యప్రాణులను కాపాడుకుందాం..

సత్తుపల్లిటౌన్: వన్యప్రాణులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సత్తుపల్లి రేంజర్ పి.స్నేహలత తెలిపారు. వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవాల సందర్భంగా సత్తుపల్లి నీలాద్రి అర్బన్ పార్కులో మంగళవారం ఐకేపీ మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రేంజర్ మాట్లాడగా వైల్డ్‌లైఫ్ ఎక్స్‌ఫెర్ట్ అధికారి దీపక్ నారాయణ్, డీఆర్‌ఓ ముత్యాలరావు, ఎఫ్‌బీఓ ముక్తి వెంకటేశ్వర్లు, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ మధిర యూనిట్ ఎన్నిక ఏకగ్రీవం


అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసరావు, రజనీకాంత్

మధిర: టీఎన్జీవోస్ మధిర యూనిట్ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈమేరకు సీహెచ్.మధు ఎన్నికల అధికారిగా వ్యవహరించగా అధ్యక్షుడిగా గుర్రం శ్రీనివాసరావు, కార్యదర్శిగా గద్దల రజినీకాంత్, కోశాధికారిగా డీ.వీ.సాయికుమార్‌తో పాటు మరో 12 మంది సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. టీఎన్జీవోస్ జిల్లా కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్‌తో పాటు కొమరగిరి దుర్గాప్రసాద్, కె.లలితకుమారి, పెద్దినేని రాధాకృష్ణ, టి.ప్రవీణ్, సగ్గుర్తి ప్రకాశరావు, యర్రా రమేష్, బజ్జురి వెంకటేశ్వరరావు, ఆశాజ్యోతి పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీ మధిరకు స్థానం


రాష్ట్ర కమిటీకి ఎన్నికైన నాయకులు

మధిర: పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీలో మధిరకు చెందిన పలువురికి స్థానం లభించింది. ఈమేరకు అసోసియేట్ అధ్యక్షుడిగా డి.వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎస్.కే.మదార్, రాష్ట్ర కార్యదర్శిగా టి.కృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. వీరిని జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి, సుధాకర్‌తో పాటు ఆర్.బ్రహ్మారెడ్డి, సీహెచ్‌వీ.రవికుమార్, కొలగాని ప్రసాదరావు, బుసా కోటేశ్వరరావు, పురం సంగారావు, నర్సింహారావు, శాంతబాబు, అప్పారావు, శ్రీనివాసరావు, శ్రీనివాస్, జ్యోతి, అనసూయ, బాబూరావు, తదితరులు అభినందించారు.

కోల్ ఇండియా విజేత రామకృష్ణకు సత్కారం

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి జేవీఆర్ ఓసీ ఉద్యోగి రామకృష్ణ కోల్ ఇండియా బాడీబిల్డింగ్ విభాగంలో మిస్టర్‌కోల్ ఇండియాగా 75 కేజీల కేటగిరిలో గోల్డ్, ఓవర్ ఛాంపియన్‌షిప్‌లో ఛాంపియన్‌గా నిలిచాడు. ఈ సందర్భంగా మంగళవారం సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీ రామారావు, బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్, నాగప్రకాష్, సమ్మయ్య, నాగేశ్వరరావు, బాలాజీ, కోటి, సురేష్, ఐవి రెడ్డి, మురళీ, శ్రీనివాస్, రాము, కొమరయ్య, తిరుమలరావు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి ఆర్థిక సాయం

వైరా: మండలంలోని కుప్పెనకుంట్లకు చెందిన యశ్వంత్ కుమార్ ఉత్తరాఖండ్‌లో నిర్వహించే అండర్–19 క్రికెట్ టీంకు ఎన్నికయ్యాడు. దీంతో మంగళవారం వైరా గ్రేటర్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థికి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా పలువురు నిరుపేద మహిళలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. పాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, శ్రీకాంత్, శ్యాంబాబు, ప్రభాకర్ రావు, కిషన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత


చింతకాని: మండలంలోని కొదుమూరు గ్రామానికి చెందిన లబ్ధిదారుడు గుడిమళ్ల రాములుకు మంగళవారం కాంగ్రెస్ నాయకుడు పెంట్యాల అప్పారావు సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న రాములుకు వైద్య ఖర్చుల నిమిత్తం డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క సిఫార్సుతో మంజూరైన రూ.60 వేల చెక్కును లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు కొల్లి శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు చిట్టిమోదు ఆదినారాయణ, బందెల అశోక్ తదితరులు పాల్గొన్నారు.


విద్యా, ఉద్యోగ రంగాల్లో అన్యాయం

ముదిగొండ: ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వం అమలు చేస్తామని చెప్పి ఉద్యోగాలు భర్తీ చేస్తుండడంతో మాదిగలకు విద్యా, ఉద్యోగ నియామకాల్లో అన్యాయం జరుగుతోందని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ నూకల నాగేశ్వరరావు మాదిగ అన్నారు. మంగళవారం ముదిగొండలో ఎమ్మార్పీఎస్ మండల కార్యాలయంలో పడిశాల నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మంలో బుధవారం జరిగే నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు సురేష్, నరేష్, ఎల్ భద్రం, అనిల్, సంగయ్యలు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు

బతుకమ్మ వేడుకలను పలు గ్రామాల్లో మహిళలు మంగళవారం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉదయం నుంచి మహిళలు అందమైన పూలతో బతుకమ్మలను తయారు చేసి గ్రామంలోని దేవాలయం సమీపంలో, సెంటర్లలో బతుకమ్మలను ఏర్పాటు చేసి ఆడి పాడి సమీపంలోని చెరువులు, ఏటిలో నిమజ్జనం చేశారు.
– సాక్షి నెట్‌వర్క్


మధిర: వేడుకల్లో పాల్గొన్న జెడ్పీ మాజీ చైర్మన్ కమల్‌రాజు, తదితరులు


కొణిజర్ల: మల్లుపల్లిలో బతుకమ్మలతో చిన్నారులు


వైరాలోని హనుమాన్‌బజార్‌లో కోలాటమాడుతున్న దృశ్యం